శివాలయాల్లో కార్తిక మాస పూజలు

మార్కండేయ స్వామి ఆలయంలో భక్తులు

బచ్చన్నపేట, నవంబర్ 25 : కార్తిక మాసం సందర్భంగా మండలంలోని శివాలయాల్లో సోమవారం భక్తులు పూజలు చేశారు. కొడవటూరులోని సిద్ధేశ్వరస్వామి ఆలయం, బచ్చన్నపేటలోని శివభక్త మార్కండేయ స్వామి ఆలయంలో పూజారులు ఓం నమఃశివాయ, గణపురం ఆనంద్‌స్వామి ఆధ్వర్యంలో అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి శివయ్యను దర్శించుకుని మొక్కలు చెల్లించారు. మార్కండేయస్వామి ఆలయంలో స్వామి వారిని వివిధ రకాల పండ్లతో అలంకరించారు. ఈ కార్యక్రమంలో సిద్ధేశ్వరస్వామి ఆలయ ఈవో చిందం వంశీ, అర్చకులు సదాశివుడు, మహాశివుడు, సిబ్బంది నూకల లక్ష్మీకాంత్‌రెడ్డి, బండారి శ్రీనివాస్, పద్మశాలి కుల పెద్దలు, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పర్యటన

బచ్చన్నపేట, నవంబర్ 25 : మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించేందుకు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మంగళవారం జనగామకు వస్తున్నారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొడిగం చంద్రారెడ్డి తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మంగళవారం ఉదయం 11 గంటలకు బోనకొల్లూరు, బసిరెడ్డిపల్లి, నాగిరెడ్డిపల్లి గ్రామాల్లో పలు అభివృద్ధి పనులు ప్రారంభిస్తారని ఆయన పేర్కొన్నారు. దీనికి మండలంలోని ఆయా గ్రామాల బీఆర్ఎస్ నాయకులు, ముఖ్య కార్యకర్తలు తరలిరావాలని కోరారు.

తరిగొప్పులలో..

తరిగొప్పుల : మండల కేంద్రంతో పాటు పోతారం, సోలిపురం, అబ్దుల్‌నాగారం గ్రామాల్లో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి మంగళవారం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి వస్తున్నారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పింగిళి జగన్మోహన్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి మండలంలోని మాజీ ప్రజాప్రతినిధులు, ఫ్యాక్స్ డైరెక్టర్లు, యూత్ నాయకులు హాజరై విజయవంతం చేయాలన్నారు.

మృతుల కుటుంబాలను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే పల్లా

మృతుల కుటుంబాలకు 'పల్లా' పరామర్శ

బచ్చన్నపేట, నవంబర్ 25: మండలంలోని కట్కూరులో వివిధ ప్రమాదాల్లో మృతి చెందిన వారి కుటుంబాలను సోమవారం సాయంత్రం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పరామర్శించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన దూసరి సాయిబాబా, ఎనుగుల కరుణకార్ కుటుంబాలను పరామర్శించి ధైర్యం చెప్పారు. ప్రమాదంలో కుటుంబ యజమానులు మృతి చెందడంతో వారిపై ఆధారపడిన వారు దయనీయ స్థితిలో ఉన్నారని పల్లా తెలిపారు. మృతుల పిల్లల చదువుల కోసం తనవంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతం ఒక్కో కుటుంబానికి రూ.10 వేల చొప్పున ఆర్థిక సాయం అందించారు. రైతుబంధుసమితి మాజీ జిల్లా అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు గంగం సతీష్‌రెడ్డి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు శ్రీశైలం, మాజీ సర్పంచ్‌లు ముశిని సునీత, స్వామి, మండల యూత్ అధ్యక్షుడు ఉపేందర్‌రెడ్డి, నాయకులు ఎల్లయ్య, రాంబ్రహ్మం, జానీ, బాలయ్య, రవి, ఐలయ్య, యాదగిరి, బాల్‌రెడ్డి పాల్గొన్నారు.

సమాఖ్య ప్రతినిధులను సత్కరిస్తున్న కలెక్టర్, అదనపు కలెక్టర్లు

రఘునాథపల్లి మహిళా సమాఖ్యకు పురస్కారం

జనగామ, నవంబర్ 25 (నమస్తే తెలంగాణ) : తెలుగు రాష్ట్రాల స్వయం సహాయక సమాఖ్య సభ్యులకు కేంద్రం ఇటీవల ప్రకటించిన జాతీయ స్థాయి పురస్కారాల్లో జనగామ జిల్లా రఘునాథపల్లి మండల సమాఖ్యకు సౌత్ జోన్ స్థాయిలో ప్రథమ బహుమతి లభించింది. సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్‌సింగ్‌ను మండల సమాఖ్య మహిళలు జాతీయ అవార్డుతో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సమాఖ్య ప్రతినిధులను కలెక్టర్ అభినందించి సత్కరించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★ I **Shobha Rani E** W/o **Thotte Ravi** Resident of Balaji Nagar H.No- 25-11-286/2, Kazipet declare that I changed my name from **Shobha Rani E** to **Thotte Rani.**

NTW-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

దాడి చేసిన వ్యక్తులపై కేసు నమోదు

రఘునాథపల్లి, నవంబర్ 25 : భూవివాదంలో తలెత్తిన గొడవలో ఓ వ్యక్తిపై ఐదుగురు దాడి చేసిన ఘటనలో నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై దూదిమెట్ల నరేశ్‌యాదవ్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మండలంలోని నక్కబొక్కలతండాకు చెందిన గుగులోత్ నర్సింహా, లక్ష్మి, గుగులోత్ తిరుపతి, జ్యోతి, గుగులోత్ దేవయ్య ఇదే గ్రామానికి చెందిన గుగులోత్ కిష్టయ్యపై భూ పంపకాల్లో తలెత్తిన గొడవను ఆసరా చేసు కొని దాడి చేశారు. దీంతో మనస్తాపం చెందిన కిష్టయ్య పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా స్థానికులు గుర్తించి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కిష్టయ్య భార్య భూల్లమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

డ్రైవర్ మృతి

లింగాలఘనపురం, నవంబర్ 25 : ట్రాక్టర్ బోల్తాపడి డ్రైవర్ మృతి చెందిన ఘటన మండలంలోని నెల్లుట్లలో సోమవారం జరిగింది. ఎస్సై బండి శ్రావణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. నెల్లుట్లకు చెందిన నర్సింగ్ సురేశ్(38) ట్రాక్టర్ డ్రైవర్‌గా ఉపాధి పొందుతున్నాడు. ఓ రైతు పొలాన్ని దున్నడానికి వెళ్తూ గుంతను గమనించకపోవడంతో ట్రాక్టర్ బోల్తా పడడంతో సురేశ్ మృతి చెందాడు. మృతుడికి భార్య , ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం దవాఖానకు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మహబూబాబాద్‌లో నిర్వహించిన మహాధర్నాకు పాలకుర్తి, దేవరుప్పుల మండలాల నుంచి తరలి వెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు, గిరిజనులు

లగచర్ల ఘటనపై బీఆర్ఎస్ శ్రేణుల ఆందోళన

- మానుకోటలో జరిగిన మహాధర్నాకు పెద్ద ఎత్తున తరలిన రైతులు
- కాంగ్రెస్ సర్కారుకు గుణపాఠం చెబుతామని వెల్లడి

పాలకుర్తి, నవంబర్ 25: రాష్ట్రంలో గిరిజనులపై జరుగుతున్న దాడులకు నిరసనగా మహబూబాబాద్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాకు మండలంలోని పార్టీ శ్రేణులు, గిరిజనులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు సోమవారం మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ ఆధ్వర్యంలో గిరిజనులు వెళ్లారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి తాను ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్లలో గిరిజనుల భూములను బలవంతంగా లాక్కుంటూ దాడులకు పాల్పడుతున్నారని తెలిపారు. దీనికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ ఉద్యమిస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి గిరిజనుల చేతిలో పరాభవం తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్‌సీఎస్ బ్యాంక్ చైర్మన్ బొబ్బల ఆశోక్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు పాము శ్రీనివాస్, నాయకులు మాచర్ల ఎల్లయ్య, కడుదుల కర్ణాకర్‌రెడ్డి, ఎండీ మదార్, జర్పుల బాలునాయక్, దేవానాయక్, మహేందర్‌నాయక్, నాగరాజు, వెంకట్, కమ్మగాని వెంకటేశ్, సురేశ్‌నాయక్, కాలురాం, కటారి పాపారావు, కారుపోతుల వేణు తదితరులు పాల్గొన్నారు.

దేవరుప్పులలో..

దేవరుప్పుల : లగచర్ల ఘటనకు నిరసనగా సోమవారం మానుకోటలో బీఆర్ఎస్ నిర్వహించిన మహాధర్నాకు మండలంలోని గిరిజనులు, రైతులు భారీగా తరలివెళ్లారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి ఇచ్చిన పిలుపు మేరకు వందలాది మంది కదిలారు. బీఆర్ఎస్ మండల నాయకుడు పల్లా సుందరరాంరెడ్డి సారథ్యంలో పలు వాహనాల్లో శ్రేణులు తరలివెళ్లారు. ఆయన మాట్లాడుతూ గిరిజనుల భూములు లాక్కుంటే సీఎంకు గుణపాఠం తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రసిండెంట్ ధరావత్ రాంసింగ్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు బానోత్ నవీన్ నాయక్, బానోతు రాజన్న, బస్వ మల్లేశ్, ఏల సుందర్, చింత రవి, వంగ అర్జున్, కుతాటి నర్సింహులు, ఆల కుంట్ల యాదగిరి, తిరుమలేశ్, అనంతోజు కృష్ణమూర్తి, గండిపల్లి యాకయ్య, పానుగంటి కృష్ణ, అరుణ్, గేమా నాయక్, దేవానాయక్, లవుడ్యా ఉపేందర్, లాలూనాయక్, కోక్యానాయక్, మూఢ రవి, కిషన్, భూక్యా శ్రీను, మాలోత్ మధుసూదన్, అమర్ సింగ్, బావ్ సింగ్, కున్సోతు మధుసూదన్ పాల్గొన్నారు

'రైతుబంధు' ఆగిన మాట వాస్తవమే

రాష్ట్ర ప్రభుత్వ విప్ రామచంద్రూనాయక్

సమావేశంలో మాట్లాడుతున్న జాటోత్ రామచంద్రూనాయక్

పాలకుర్తి, నవంబర్ 25: 'రైతుబంధు' పథకం ఆగిన మాట వాస్తవమేనని, దీనిపై ప్రభుత్వం క్షేత్రస్థాయిలో పరిశీలించి సన్న, చిన్నకారు రైతులకు పంట సాయం త్వరలోనే అందిస్తామని ప్రభుత్వ విప్ జాటోత్ రామచంద్రూనాయక్ అన్నారు. పాలకుర్తి వ్యవసాయ మార్కెట్(చాకలి ఐలమ్మ) కమిటీ పాలక వర్గ ప్రమాణ స్వీకారం సోమవారం మండల కేంద్రంలో ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డితో నేతృత్వంలో నిర్వహించారు. మార్కెట్ కమిటీ చైర్మన్‌గా లావుడ్యా మంజుల భాస్కర్, వైస్ చైర్మన్‌గా అనుముల మల్లారెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా రామచంద్రూనాయక్ మాట్లాడుతూ ధనిక రైతులకు పంట సాయం ఇవ్వమని తెలిపారు. శాసనసభ నియోజక వర్గాల అభివృద్ధి కోసం సీఎం రేవంత్‌రెడ్డి ఏడాదికి రూ.200 కోట్లు విడుదల చేస్తున్నారని తెలిపారు. రైతుల పంట రుణాల మాఫీ కోసం ఇప్పటికే రూ.18 వేల కోట్ల అందించారని, మిగిలిన రూ.13 వేల కోట్ల రుణమాఫీకి చర్యలు తీసుకుంటున్నారని ఆయన తెలిపారు. త్వరలోనే రైతుభరోసా నిధులు విడుదల చేస్తామన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో ఆసరా పింఛన్ల పెంపు, మహిళలకు రూ.2500 పంపిణీ మిగిలిపోయాయని, వీటిని కూడా త్వరలోనే అమలు చేస్తామన్నారు. ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్, ఈ కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి జన్ను భాస్కర్, డీఎంవో నరేంద్ర, ఏడీఏ పరశురాం, మాజీ ఎంపీ ధరావత్ రవీంద్రనాయక్, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమండ్ల ఝాన్సీరెడ్డి, నాయకులు లకావత్ లక్ష్మీనారాయణ, చిట్యాల శ్వేత, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, హమ్యానాయక్, గిరగాని కుమారస్వామి, నల్ల శ్రీరాం, సురేశ్ నాయక్, ముద్దసాని సురేశ్, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

వచ్చే నెల 27, 28 తేదీల్లో సీపీఎం జిల్లా మహాసభలు

రఘునాథపల్లి, నవంబర్ 25 : సీపీఎం జిల్లా మహాసభలు వచ్చే నెల 27, 28 తేదీల్లో స్టేషన్‌ఘన్‌పూర్‌లో నిర్వహిస్తున్నట్లు పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు, మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షుడు రాపర్తి రాజు తెలిపారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమావేశానికి కాసాని పుల్లయ్య అధ్యక్షత వహించగా ఆయన మాట్లాడారు. జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారం కోసం సీపీఎం ఉద్యమాలు నిర్వహిస్తుందని పేర్కొన్నారు. పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని పోరాటం నిర్వహిస్తున్నామని రాజు తెలిపారు. గ్రామాల్లో బెల్టు షాపులను అరికట్టేందుకు ఎక్సైజ్ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి గంగాపురం మహేందర్, మండల కమిటీ సభ్యులు మైలారపు వెంకటేశ్వర్లు, కడారి ఐల య్య, మంచాల మల్లేశ్, నామాల యాదగిరి, పొదల లవకుమార్ పాల్గొన్నారు.

పురుగు కాటుతో మహిళా కూలి మృతి

నర్మెట, నవంబర్ 25: గుర్తు తెలియని పురుగు కాటుతో మహిళ మృతి చెందిన ఘటన మండలంలోని కన్నెబోయినగూడెంలో చోటుచేసుకుంది. హెడ్ కానిస్టేబుల్ హిదాయత్ ఆలీ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కన్నెబోయినగూడెం శివారు బిక్యతండాకు చెందిన బానోత్ సుక్క మ్మ(49) ఇదే గ్రామానికి చెందిన ఓ రైతు వ్యవసాయ క్షేత్రంలో ఆదివారం పనికి వెళ్లింది. ఈ క్రమంలో కుడి కాలుకు ఏదో గుర్తు తెలియని పురుగు కుట్టడంతో ఆమె అస్వస్థతకు గురైంది. బాధితురాలిని చికిత్స కోసం వెంకిర్యాల గ్రామంలో ఓ ఆర్ఎంపీ వద్దకు తీసుకెళ్లగా మృతిచెందినట్లు హెడ్‌కానిస్టేబుల్ హిదాయత్‌అలీ తెలిపాడు. మృతురాలి భర్త సీతారం సోమవారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మృతురాలికి ఇద్దరు కూతుర్లు ఉన్నారు. ఇదిలా ఉండగా ఈ ఘటనతో స్థానికంగా విషాదం నెలకొంది.

ప్రజల సహకారంతోనే గ్రామాల్లో అభివృద్ధి పనులు: కడియం

గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెలే కడియం శ్రీహరి

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 25 : ప్రజలందరి సహకారంతో గ్రామాలను అభివృద్ధి చేస్తామని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. సోమవారం మండలంలోని ఇప్పగూడెంలో గ్రామసభ నిర్వహించగా ఎమ్మెల్యేకు స్థానికులు పలు సమస్యలను వివరించారు. ప్రభుత్వ దవాఖానకు వైద్యులు సమయానికి రావడం లేదని, రెండేళ్ల క్రితం పూర్తయిన శ్మశాన వాటికకు నీటి సౌకర్యం లేదన్నారు. దేవాదుల కాల్వ ఉన్నా చెరువులు నింపే అవకాశం లేకపోవడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పలువురు తెలిపారు. ఇప్పగూడెం మీదుగా జనగామకు బస్సు సౌకర్యం కల్పించాలని, గ్రామాలకు లింకు రోడ్లు ఏర్పాటు చేయాలని, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు ఇవ్వాలని కోరారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పేదలకు అందడం లేదని వివిధ పార్టీలకు చెందిన నాయకులు, ప్రజలు ఆరోపించారు. అనంతరం ఎమ్మెల్యే కడియం మాట్లాడుతూ వచ్చే యాసంగి వరకు సాగు నీటి సమస్యను పరిష్కరిస్తామన్నారు. గ్రామంలో రోడ్ల విస్తరణకు రూ.కోటి మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో వెంకటేశ్వర్లు, ఎంపీడీవో విజయశ్రీ, పీఆర్ డీఈ రాజగోపాల్, ఏఈ రామకృష్ణ, ఏజీఎస్ ఏపీవో ప్రేమయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శిరీశ్‌రెడ్డి, గ్రామ అధ్యక్షుడు గోడుగు రాజయ్య, నాయకులు కత్తుల కట్టయ్య, పిల్లి శ్రీను, గొడిషాల యాదగిరి, అజయ్ రెడ్డి, మంద రాజు, మునిగల రమేశ్, యాకయ్య, పల్లె రవి పాల్గొన్నారు.

నెల్లుట్ల శివారులోని పత్తి మిల్లులో అగ్నిప్రమాదం

నెల్లుట్లలోని కాటన్ మిల్లులో దగ్ధమైన పత్తి

లింగాలఘనపురం, నవంబర్ 25 : మండలంలోని నెల్లుట్ల పత్తి మిల్లులో సోమవారం అగ్ని ప్రమాదం జరిగింది. బాబాతాజొద్దీన్ సైలానీ కాటన్‌మిల్లులో సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. మరోవైపు ప్రైవేటులో వ్యాపారంగా పత్తిని ప్రతి రోజూ కొనుగోలు చేస్తుంటారు. సీసీఐ పత్తిని ఎప్పటి కప్పుడు తరలిస్తుండగా, ప్రైవేటుగా కొనుగోలు చేసిన పత్తి మిల్లులోనే ఉంది. ఈ క్రమంలో సోమవారం పత్తి నిల్వకు వెనుక వైపు నుంచి నిప్పు అంటుకుని మంటలు లేచాయి. వాచ్‌మెన్ గమనించి మిల్లు యజమానులకు సమాచారం అందించడంతో ఆర్పే ప్రయత్నం చేశాడు. అగ్నిమాపక సిబ్బంది వచ్చేవరకే మంటలు అదుపులోకి వచ్చాయి. మిల్లులో ఆరు వేల క్వింటాళ్ల పత్తి నిల్వ ఉందని పలువురు తెలిపారు. దీంతో 10 నుంచి 15 క్వింటాళ్ల పత్తి పైపొరకు అగ్గి అంటుకుందని, సుమారు రూ.5 లక్షలు నష్టం వాటిల్లిందని మిల్లు యజమాని అజిత్ తెలిపాడు. పత్తిని విక్రయించిన రైతులు భయాందోళనలకు గురి కావొద్దని, విక్రయించిన వారి బ్యాంకు అకౌంట్ డబ్బులను జమచేశామని ఆయన వివరించారు. ఘటనా స్థలాన్ని తహసీల్దార్ ఆం డాలు, మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్, వైస్ చైర్మన్ కొల్లూరి నరసింహులు ,మార్కెట్ కార్యదర్శి శ్రీనివాస్, మార్కెటింగ్ పర్చేజింగ్ ఆఫీసర్ నర్సిరెడ్డి, జనగామ సీఐ దామోదర్‌రెడ్డి, ఎస్సై బండి శ్రావణ్‌కుమార్, ఏఎంసీ డైరెక్టర్లు నీలం మోహన్, శ్రీలతారెడ్డి తదితరులు సందర్శించారు.

అక్షరాస్యతపై అవగాహన సదస్సు

కొడకండ్ల, నవంబర్ 25 : ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగాలని ప్రగతి సేవా సమితి వ్యవస్థాపకుడు గద్దల జాన్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆర్థిక అక్షరాస్యతపై మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రగతి సేవా సమితి 1995లో 30 మంది మహిళలతో పొదుపు సంఘంగా ఏర్పడిందన్నారు. నేడు 30 కో-ఆపరేషన్ సొసైటీలతో బలపడిందన్నారు. మండల కో ఆర్డినేటర్ ఏల్పుగొండ ఉపేందర్, సీహెచ్ వెంకన్న, చిదిరాల ఎల్లయ్య పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న గద్దల జాన్

'ప్రజావాణి' దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి : కలెక్టర్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ షేక్‌రిజ్వాన్ బాషా

జనగామ, నవంబర్ 25 (నమస్తే తెలంగాణ) : ప్రజావాణిలో స్వీకరించే దరఖాస్తులు, ఫిర్యాదులు, వినతులను పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్లు పింకేశ్‌కుమార్, రోహిత్‌సింగ్‌తో కలిసి ఆయన ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. జనగామ పట్టణం సంజయ్‌నగర్ చమన్ సమీపంలో ఇళ్ల మధ్యలో బెల్టు షాపు నిర్వహిస్తుండడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికుడు మల్లయ్య కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. జనగామ ప్రభుత్వ ఆసుపత్రి, వైద్య కళాశాలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి ఇటీవల జారీ చేసిన నోటిఫికేషన్‌లో తాను వార్డు బాయ్ పోస్టుకు దరఖాస్తు చేసుకుంటే ఎంపిక జాబితాలో పేరు వచ్చినా ఉద్యోగం ఇవ్వడంలేదని లింగాలఘనపురం మండలం నెల్లుట్లకు చెంపిడ జే సత్తయ్య ఫిర్యాదు చేశారు. తన తండ్రి పేరిట ఉన్న భూమిని తన పేరిటకు బదలాయించి పాస్‌బుక్ ఇవ్వాలని నర్మెట మండలం వెల్దండికు చెందిన నక్కల వెంకటయ్య దరఖాస్తు చేశారు. వివిధ సమస్యలపై కలెక్టర్‌కు 42 దరఖాస్తులు వచ్చాయి. ఫిర్యాదుల పరిష్కారం కోసం మండలాల తహసీల్దార్లతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. దరఖాస్తులను వెంటనే పరిశీలించి వాటి పరిష్కారంలో వేగం పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, డీఆర్‌డీవో వసంత, డీఈవో రాము, జిల్లా పౌర సరఫరాల అధికారిణి సరస్వతి, డీబ్ల్యూవో ఫ్లోరెన్స్, డీఏవో రామారావునాయక్, డీపీవో స్వరూప పాల్గొన్నారు.

డాటా ఎంట్రీని పూర్తిచేయాలి

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఆన్‌లైన్ నమోదు ప్రక్రియలో వేగం పెంచి ఈనెలాఖరు వరకు పూర్తి చేయాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆన్‌లైన్‌కు సం బంధించిన యాక్షన్ ప్లాన్‌ను ప్రణాళికాబద్ధంగా రూపొందించుకొని పూర్తి చేయాలని కోరారు. అలసత్వం లేకుండా అవసరం మేరకు అదనంగా కంప్యూటర్లతోపాటు ఆపరేటర్లను ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలలు, వసతి గృహాలు, ఆస్పత్రుల్లో మధ్యాహ్న భోజన పథకం అమలును పర్యవేక్షించాలని అధికారులను ఆయన ఆదేశించారు. డిస్ట్రిక్ట్ ఫుడ్ సేఫ్టీ కమిటీలను ఏర్పాటు చేశామని చెప్పారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), (రెవెన్యూ)తో కలిసి రెండు కమిటీలుగా ఉండాలని సూచించారు. (స్థానిక సంస్థలు) కమిటీలో డీపీవో, డీఎంసీఎస్, జడ్పీ సీఈవో, జీసీడీవో సభ్యులుగా ఉంటారని, (రెవెన్యూ) కమిటీలో డీఎల్పీవో, డీసీఎస్‌వో, డిప్యూటీ జడ్పీ సీఈవో, జిల్లా కో-ఆర్డినేటర్లు సభ్యులుగా ఉన్నారన్నారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, డీఆర్‌డీవో వసంత, డీఈవో రాము, డీపీవో స్వరూప, డీఏవో రామారావునాయక్ పాల్గొన్నారు.

స్వామి వారికి పుష్పాభిషేకం నిర్వహిస్తున్న అర్చకులు

ముగిసిన లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

జఫర్‌గఢ్, నవంబర్ 25 : వేల్పుగొండ లక్ష్మీనరసింహాస్వామి వారి బ్రహ్మోత్సవాలు సోమవారం ముగిశాయి. మండల కేంద్రంలోని సీతారామచంద్రస్వామి దేవాలయంలో నిర్వహించిన వేడుకల్లో చివరి రోజు ఉదయం సుప్రభాతం, సేవాకాలం, ప్రాబోధకి, నిత్యాహవచనం, శాంతి హోమం, మహాపూర్ణాహుతి, చక్రతీర్థం, ఆంజనేయస్వామి విగ్రహావిష్కరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు వెంకటాచార్యులు, శ్రీనివాసాచారి, కృష్ణ మాచారి పాల్గొన్నారు.

అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన

వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే రాజయ్య

జఫర్‌గఢ్‌లో అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని రేగడితండా శివారు కేజీ తండాకు చెందిన విగ్రహ దాత లకావత్ రవీందర్‌నాయక్ దంపతులతో నిర్వహించిన వేడుకల్లో ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. విగ్రహాన్ని అందించిన రవీందర్‌నాయక్ దంపతులను రాజయ్య అభినందించారు.

నేడు దివ్యాంగుల చలో హైదరాబాద్

దేవరుప్పుల, నవంబర్ 25: ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు దివ్యాంగులకు రూ.6 వేలు పెన్షన్ చెల్లించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం చలో హైదరాబాద్ నిర్వహిస్తున్నట్లు వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ధరావత్ స్వామి తెలిపారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం మండల కన్వీనర్ భూక్యా యాకూబ్‌తో కలిసి కరపత్రాలను ఆవిష్కరించారు. స్వామి మాట్లాడుతూ హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలన్నారు. వికలాంగుల ఆత్మబంధువు మంద కృష్ణమాదిగ పిలుపుమేరకు చేపట్టిన ధర్నాకు దివ్యాంగులు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుగులోత్ శ్రీను, నీమా, రవి, మేడ స